# AIIMS Bibinagar Celebrates, SPARK 2021, First Annual Sports Carnival.

## ఏయిమ్స్‌లో క్రీడాపోటీలు

**భువనగిరి (కిరణాలు):** మండల కేంద్రంలో గల ఏయిమ్స్ మెడికల్ కళాశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులకు మధ్య క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా మాట్లాడుతూ మొదటిసారిగా ఏయిమ్స్ ఆవరణలో విద్యార్థులకు, అధ్యాపకులకు మధ్య క్రీడాపోటీలు నిర్వహించడం హర్షనీయమన్నారు. కోవిడ్ కారణంగా గత కొన్ని నెలలుగా ఏయిమ్స్ మైదానం అడవిని తలపించేదనీ, ప్రస్తుతం ఈ మైదానం విద్యార్థుల క్రీడాపోటీలతో కిటకిట లాడుతుందని అన్నారు. విద్యార్థుల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం క్రికెట్ మైదానం, వాలీబాల్ మైదానం, టెన్నీస్ కోర్టును ప్రత్యేకంగా చదును చేయించడం జరిగిందన్నారు. గత 10 రోజులుగా విద్యార్థులు పలు క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్నారని, మార్చి 10న జరిగే ఏయిమ్స్ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు మెమోంటోలు బహుకరించడం జరుగుతుందన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, డీన్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, అనంతరావు

**బీబీనగర్, న్యూస్‌టుడే:** క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. శనివారం బీబీనగర్ ఎయిమ్స్‌లో 'స్పార్క్-ద స్పోర్ట్స్ కార్నివాల్ 2021' ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మధ్య స్నేహ భావాలను పెంపొందించడంతో పాటు వారిలో మానసికోల్లాసాన్ని నింపేందుకు ('స్పోర్ట్స్ కార్నివాల్') క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది టీంలుగా ఏర్పడి క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, త్రోబాల్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అంతకుముందు డైరెక్టర్ భాటియా అందరితో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఏటా ఇలాంటి పోటీలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌పీ అనంతరావు, కార్నివాల్ ఇన్‌ఛార్జిలు డాక్టర్ రేఖా ప్రియదర్శిని, డాక్టర్ అయ్యశ్యామ సుందర్, ప్రతినిధులు డాక్టర్ శ్యామల, డాక్టర్ గోవిం రోహిత్, కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో క్రీడా పోటీలు...




భువనగిరి, ఫిబ్రవరి 28 (నేటి మనదేశమ్ ప్రతినిధి): భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌లో మొదటి సారి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ మొదటిసారిగా క్రీడలు జరుపడం సంతోషంగా ఉంది అని తెలిపారు. కోవిడ్ వల్ల గత కొన్ని నెలలుగా ఎయిమ్స్ మైదానం అడవిలా ఉందని, ప్రస్తుతం ఈ మైదానం విద్యార్థులతో కిటకిటలాడుతోందని అన్నారు. విద్యార్థల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం లో క్రికెట్ మైదానం, వాలీబాల్ మైదానం, టెన్నీస్ మైదానం ను చదును చేసామని తెలిపారు. గత పది రోజులు గా విద్యార్థులు ఆటలు ఆడుతున్నారని, ఈ రోజు క్రీడా దినోత్సవం అని తెలిపారు. మార్చి 10న ఎయిమ్స్ వార్షిక దినోత్సవం అని పేర్కొన్నారు.



ఫైనల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా

# ఎయిమ్స్‌లో ముగిసిన క్రీడా పోటీలు

బీబీనగర్, ఫిబ్రవరి 27: బీబీనగర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పార్క్-స్పోర్ట్ వార్షిక కార్నివాల్-2021 ఫైనల్ పోటీలను శనివారం ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్, త్రోబాల్ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డాక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# بی بی نگر ایمس میں کرکٹ ٹورنمنٹ کا انعقاد عمل میں آیا

بھونگیر۔28 فبروری(اعتماد نیوز)بی بی نگر ایمس میں پہلی مرتبہ کرکٹ ٹورنمنٹ مقابلہ کا انعقاد عمل میں آیا۔ اس موقع پر ایمس ڈائرکٹر ویکاس بھاٹیا نے کہا کہ پہلی مرتبہ ایمس میں کرکٹ




مقابلہ کا انعقاد عمل لانے سے انہیں بے حد خوشی ہوئی ہے۔ کویڈ کے پیش نظر کچھ دنوں سے ایمس کا میدان جنگل کی مانند تھا۔ لیکن اب ایمس میں تعلیمی سرگرمیوں کے آغاز کے ساتھ ہی ایمس میں ایک۔ خوشحالی آئی ہے۔ انہوں نے کہا کہ طلبہ میں کھیل کو پروان چڑھانے کیلئے ایمس میدان کو صاف کیا گیا ہے۔ میدان میں کرکٹ، والی بال، ٹینس، کھیلوں کیلئے صاف کیا گیا ہے۔ انہوں نے کہا کہ گزشتہ دس دنوں سے ایمس میں کھیلوں کا آغاز ہوا ہے۔ انہوں نے کہا کہ کرکٹ ٹورنمنٹ میں کامیابی حاصل کرنے والی ٹیم کو مارچ میں منعقدہ ایمس کانوکیشن۔ پروگرام میں انعامات سے نوازا جائے گا۔

# ఎయిమ్స్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు






యాదాద్రి భువనగిరి / బీబీనగర్ ,ఫిబ్రవరి28(వుదయం ప్రతినిధి): బీబీనగర్ ఎయిమ్స్ లో మొదటి సారి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కలిపి జరిగాయి. గెలుపొందిన విద్యార్థుల కు షీల్డులు మొదటి వార్షికోత్సవం రోజున బహుకరించనున్నారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా మాట్లాడుతూ మొదటిసారి గా క్రీడలు జరుపడం సంతోషంగా ఉంది అని తెలిపారు. కోవిడ్ వల్ల గత కొన్ని నెలలుగా ఎయిమ్స్ మైదానం అడవిలా ఉందని, ప్రస్తుతం ఈ మైదానం విద్యార్థులతో కిటకిటలాడుతోందని అన్నారు. విద్యార్థల కోసం ఆహ్లాదకరమైన వాతావరణం లో క్రికెట్ మైదానం, వాలీబాల్ మైదానం, టెన్నీస్ మైదానం ను చదును చేసామని తెలిపారు. గత పది రోజులు గా విద్యార్థులు ఆటలు ఆడుతున్నారని, ఈ రోజు క్రీడా దినోత్సవం అని తెలిపారు. మార్చి 10న ఎయిమ్స్ వార్షిక దినోత్సవం అని పేర్కొన్నారు.